# ఈ మహిమగల రాజు ఎవరు?

Php 2:5 - 11

5 క్రీస్తుయేసునకు కలిగిన యీ మనస్సు మీరును కలిగియుండుడి.

6 ఆయన దేవుని స్వరూపము కలిగినవాడైయుండి, దేవునితో సమానముగా ఉండుట విడిచిపెట్టకూడని
భాగ్యమని యెంచుకొనలేదు గాని

7 మనుష్యుల పోలికగా పుట్టి, దాసుని స్వరూపమును ధరించుకొని, తన్ను తానే రిక్తునిగా చేసికొనెను.

8 మరియు, ఆయన ఆకారమందు మనుష్యుడుగా కనబడి, మరణము పొందునంతగా, అనగా
సిలువమరణము పొందు నంతగా విధేయత చూపినవాడై, తన్నుతాను తగ్గించుకొనెను.

9 అందుచేతను పరలోకమందున్నవారిలో గాని, భూమిమీద ఉన్నవారిలో గాని,

10 భూమి క్రింద ఉన్నవారిలో గాని, ప్రతివాని మోకాలును యేసునామమున వంగునట్లును,

11 ప్రతివాని నాలుకయు తండ్రియైన దేవుని మహిమార్థమై యేసుక్రీస్తు ప్రభువని ఒప్పుకొనునట్లును,
దేవుడు ఆయనను అధికముగా హెచ్చించి, ప్రతి నామమునకు పైనామమును ఆయనకు అనుగ్రహించెను.

- క్రీస్తు యొక్క ముందు ఉనికిని గమనిస్తే ఆయన దేవుని స్వరూపము గలవాడై యుండియు, తండ్రి చిత్తము నెరవేర్చుటకు పరలోకములో తన స్థానమును వదిలి పెట్టెను.

- తనకు కలిగివున్న సమస్త హక్కులను వదిలి, స్త్రీ గర్భము ద్వారా మనుషుని పోలికగా జన్మించి, దాసును స్వరూపమును ధరించుకొని తనను తానూ తగ్గించుకొనెను.

- ఒక దాసునివలె మరణము వరకు విధేయత చూపినందున తండ్రి సమస్తములో గనపరచి అన్ని నామములకన్నా పై నామమును తనకనుగ్రహించెను.

**5వ వచనమును గమనిస్తే**

Php 2:5 క్రీస్తుయేసునకు కలిగిన యీ మనస్సు మీరును కలిగియుండుడి.

ఏమిటి ఆ క్రీస్తు మనస్సు? అది వినయం, విదేయత, దాస్యత్వం, ఈ దినములలో చాలామటుకు ప్రకటించనివి మరియు వినపడనివి.

మనస్సు మారి రూపాంతరము పొందుట దేవుని చిత్తము.

Rom 12:2 మీరు ఈ లోక మర్యాదను అనుసరింపక, ఉత్తమమును, అనుకూలమును, సంపూర్ణమునై యున్న దేవుని చిత్తమేదో పరీక్షించి తెలిసికొనునట్లు మీ మనస్సు మారి నూతనమగుటవలన రూపాంతరము పొందుడి.

ఈ క్రిస్టమస్ లో గుర్తించవలసినది ప్రతి మోకాలు ఆయన నామమున వంగుట అను మాటను గమనించాలి.

1. నక్షత్రములు, పరలోకము, దేవదూతలు ఆయనను స్తుతించెను

౨. జంతువులు ఆయనను స్తుతించెను

3. జ్ఞానులు ఆయనను స్తుతించెను

4. భక్తులు ఆయనను స్తుతించెను

## ఆయనను స్తుతించు వాటిని వాక్యంలో చూద్దాము

కీర్తనలు 148 : 1 - 3

1 యెహోవాను స్తుతించుడి. ఆకాశవాసులారా, యెహోవాను స్తుతించుడి ఉన్నతస్థలముల
నివాసులారా, ఆయనను స్తుతించుడి.

౨ ఆయన దూతలారా, మీరందరు ఆయనను స్తుతించుడి ఆయన సైన్యములారా, మీరందరు ఆయనను
స్తుతించుడి.

3 సూర్యచంద్రులారా, ఆయనను స్తుతించుడి కాంతిగల నక్షత్రములారా, మీరందరు ఆయనను
స్తుతించుడి.

ఈవాక్యము దేవదూతలు పశువుల కాపరులు దర్శించినప్పుడు నెరవేరుట చూడవచ్చును

Luke 2:13 -14

13 వెంటనే పరలోక సైన్యసమూహము ఆ దూతతో కూడనుండి

14 సర్వోన్నతమైన స్థలములలో దేవునికి మహిమయు ఆయన కిష్టులైన మనుష్యులకు భూమిమీద సమాధానమును కలుగునుగాక అని దేవుని స్తోత్రము చేయుచుండెను.

- దేవదూతలు సర్వోన్నత స్థలములలోని దేవునికి స్తోత్రములు చెల్లించెను,
- నక్షత్రములు ప్రకటన 22 : 16 లోని ప్రకాశవంతమైన వేకువచుక్కకు స్తోత్రములు చెల్లించినవి.

## 2. జంతువులు వాని సృష్టికర్తను గుర్తించినవి

యెషయా 1 : 2 - 3

2 యెహోవా మాటలాడుచున్నాడు ఆకాశమా, ఆలకించుము; భూమీ, చెవియొగ్గుము. నేను పిల్లలను పెంచి గొప్పవారినిగా చేసితిని వారు నామీద తిరుగబడియున్నారు.

3 ఎద్దు తన కామందు నెరుగును గాడిద సొంతవాని దొడ్డి తెలిసికొనును ఇశ్రాయేలుకు తెలివిలేదు నాజనులు యోచింపరు.

పశువుల పాకలోని ప్రతి జంతువు తమ సృష్టికర్తను గుర్తించాయి కానీ దేవుని స్వంత ప్రజలు (ఒక దేశముగా) ఆయనను గుర్తించలేదు.

- సృష్టంతయు సృష్టి కర్తను గుర్తించిన కానీ!

John 1:10 – 12

10 ఆయన లోకములో ఉండెను, లోక మాయన మూలముగా కలిగెను గాని లోకమాయనను తెలిసికొనలేదు.

11 ఆయన తన స్వకీయులయొద్దకు వచ్చెను; ఆయన స్వకీయులు ఆయనను అంగీకరింపలేదు.

12 తన్ను ఎందరంగీకరించిరో వారికంద రికి, అనగా తన నామమునందు విశ్వాసముంచినవారికి, దేవుని పిల్లలగుటకు ఆయన అధికారము అనుగ్రహించెను.

- ఇశ్రాయెల్ ఒక దేశముగా వారి రాజును గుర్తించలేదు,
- యెరూషలేము గ్న్యానుల వార్తనువిని కలవరపడిరి.
- గాడిదపై యెరూషలేములోనికి వచ్చిన వారి రాజును చూచి ఎవరితను అనిరి?

Mat 21:10 ఆయన యెరూషలేము లోనికి వచ్చినప్పుడు పట్టణమంతయు ఈయన ఎవరో అని కలవరపడెను.

తన్ను అంగీకరించిన వారికందరికి, అనగా తన నామమునందు విశ్వాసముంచినవారికి, దేవుని పిల్లలగుటకు ఆయన అధికారము అనుగ్రహించెను.

## 3. జ్ఞానులు ఆయనను స్తుతించెను

Proverb 25:2

సంగతి మరుగుచేయుట దేవునికి ఘనత సంగతి శోధించుట రాజులకు ఘనత.

జ్ఞానులు ఆయనను కనుగొందురు, సమస్త బుద్ధి గ్న్యాన సర్వ సంపదలు గుప్తమైన యేసును వారు వెతికిరి.

Col 2:3 బుద్ధి జ్ఞానముల సర్వ సంపదలు ఆయనయందే గుప్తములైయున్నవి.

- ✓ యేసుని ఆలయములో ప్రతిష్టహించునపుడు అక్కడ వున్న అన్న అను ఒక ప్రవక్త్రి

Luk 2:36 మరియు ఆషేరు గోత్రికురాలును పనూయేలు కుమార్తెయునైన అన్న అను ఒక ప్రవక్త్రి యుండెను. ఆమె కన్యాత్వము మొదలు ఏడేండ్లు పెని మిటితో సంసారముచేసి బహుకాలము గడిచినదై,

Luk 2:38 ఆమెకూడ ఆ గడియలోనే లోపలికి వచ్చి దేవుని కొనియాడి, యెరూషలేములో విమోచనకొరకు కనిపెట్టుచున్నవారందరితో ఆయనను  గూర్చి మాటలాడుచుండెను.

మోషే కంటే గొప్ప ప్రవక్తగా ఈ స్త్రీ యేసుని గుర్తించింది. ( అపో 7 : 37 , ద్వితీ 18 : 18 - 19)

✓ నీతిమంతుడు మరియు భక్తిపరుడైన సుమెయోను ఆయనను గుర్తించెను.

Luk 2:25

యెరూషలేము నందు సుమెయోనను ఒక మనుష్యుడుండెను. అతడు నీతి మంతుడును భక్తిపరుడునైయుండి, ఇశ్రాయేలుయొక్క ఆదరణకొరకు కనిపెట్టువాడు; పరిశుద్ధాత్మ అతనిమీద ఉండెను.

## గొర్రెల కాపరులు :

గొర్రెల కాపరులు: వీరు క్రీస్తుకు దగ్గరగా కూర్చుని వున్నారు, ఈ కాపరులు దేవుని నిజమైన సేవకులకు లేక కాపరులకు  సాదృశ్యమై యున్నారు.

క్రీస్తు మొదటి రాకడ వార్త వారిదగ్గర కొచ్చే సమయానికి వారు.;

Luk ౨:8 ఆ దేశములో కొందరు గొల్లల కాపరులు పొలములో ఉండి రాత్రివేళ తమ మందను కాచుకొను చుండగా

Luk ౨:౯ ప్రభువు దూత వారియొద్దకు వచ్చి నిలిచెను; ప్రభువు మహిమ వారిచుట్టు ప్రకాశించినందున, వారు మిక్కిలి భయపడిరి.

Luk ౨:10 అయితే ఆ దూతభయ  పడకుడి; ఇదిగో ప్రజలందరికిని కలుగబోవు మహా సంతోషకరమైన సువర్తమానము నేను మీకు తెలియజేయు చున్నాను;

Luk ౨:11 దావీదు పట్టణమందు నేడు రక్షకుడు మీ కొరకు పుట్టి యున్నాడు, ఈయన ప్రభువైన క్రీస్తు.

- రక్షకుడు "Greek SOTER" means deliverer, ruler
- Shepards are type to ministers who look after the flock
- Levites were near to the tabernacle
- We must tell the true message to the world

Luk ౨:15 ఆ దూతలు తమయొద్దనుండి పరలోకమునకు  వెళ్లిన తరువాత ఆ గొల్లల కాపరులుజరిగిన యీ కార్యమును ప్రభువు మనకు తెలియజేయించి యున్నాడు; మనము బేత్లెహేమువరకు వెళ్లి చూతము రండని యొకనితో నొకడు చెప్పుకొని

Luk ౨:16 త్వరగా వెళ్లి, మరియను యోసేపును తొట్టిలో పండుకొనియున్న శిశువును చూచిరి.

Luk ౨:17 వారు    చూచి, యీ శిశువునుగూర్చి తమతో చెప్పబడిన మాటలు ప్రచురము చేసిరి.

Luk ౨:18 గొల్లల కాపరులు తమతో చెప్పిన సంగతులనుగూర్చి విన్న వారందరు మిక్కిలి ఆశ్చర్యపడిరి.